# విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 18, సెప్టెంబరు -2024 4 పేజీలు


## కాకాణి కౌంటింగ్ మిషన్లకు పనిలేదు : టిడిపి మండల నేత నీలం మల్లికార్జున యాదవ్

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అవినీతి సంపాదన లెక్కించుటకై ఏర్పాటు చేసుకున్న కౌంటింగ్ మిషన్లకు ప్రస్తుతం అధికారం లేకపోవడంతో పని లేకుండా పోయిందని, దీంతో తాను ఏమి మాట్లాడుతున్నాడో తనకే అర్థం కావడం లేదని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేనివిధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రతి రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని వ్యంగ్యంగా దుర్భాషలాడడం జరుగుతుందన్నారు. తాను మాట్లాడే విషయాలపై ప్రజలు కాకానిని వ్యంగ్యంగా చమత్కరిం చుకుంటున్నారన్న విషయం తనకు నేటికీ తెలియకపోవడం విచారకరమన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అవినీతి సంపాదనతో నిత్యం బిజీగా ఉన్న కాకాని నేడు తనకు, తన మిషన్లకు పని లేకపోవడంతో ప్రతిరోజు తాను తిన్నది జీర్ణించుకునేందుకై నిరంతరం సోమిరెడ్డిని తిట్టడం, అవమానకరంగా మాట్లాడడం, నీచమైన సంస్కృతిని ప్రవేశ పెడుతున్నాడు అన్నారు. కట్ అయ్యిందా తిరునల్ తరలించకపోవడంలో మాజీ మంత్రి పాత్ర ఉందని,

2

## నెల్లూరు జిల్లాను స్వచ్ఛత వైపు నడిపిద్దాం- జాయింట్ కలెక్టర్ కార్తిక్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** నెల్లూరుజిల్లానుస్వచ్ఛత వైపు నడిపించేందుకు ప్రజలందరూ స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగస్వామ్యులుకావాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ పిలుపు నిచ్చారు.నగరంలోని విఆర్సి మైదానంలో స్వచ్ఛత హి సేవ ర్యాలీని జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థుల నుద్దేశించి జేసీ మాట్లాడుతూ జిల్లాలో నేటి నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా పలు కార్య క్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలను చైతన్య పరిచేలా నగరంలో సాగిన ర్యాలీ విఆర్సి నుంచి గాంధీబొమ్మ కూడలి వరకు కొనసాగింది. తిరిగి విఆర్సి మైదానం వరకు కొనసాగింది. గాంధీ బొమ్మ సెంటర్లో మహాత్మా గాంధీ విగ్రహానికి జాయింట్ కలెక్టర్,కమిషనర్, జడ్పీ చైర్పర్సన్,అధికారులు నివాళు లర్పించారు.ఈ ర్యాలీలో ప్లకార్డులు చేతబట్టిన విద్యార్థులు వాతావరణ కాలుష్యాన్ని అరికట్టండి. ప్రకృతిని పరిరక్షించండి, ప్లాస్టిక్ వద్దు.పర్యావరణ ముద్దు, ఎలక్ట్రిక్ వాహనాలను వాడండి.. కాలుష్యాన్ని అరికట్టండి,చెత్తనుతొలగిద్దాం.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ మాట్లాడుతూ దేశంలో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి పదేళ్లుపూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛత హి సేవ పేరుతో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అర్బన్, రూరల్ ప్రాంతాల్లో వివిధ రకాలుగా పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. నేటి నుంచి 15 రోజుల పాటు ఈస్వచ్ఛతహిసేవ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల విజయవంతంలోజన్‌భాగీధారీ భూమిక చాలా ముఖ్యమన్నజేసీ, ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా ఈస్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఈ ర్యాలీలో పెద్దఎత్తున విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేశారని, ఇదే స్ఫూర్తితో అక్టోబరు 2వ తేదీ వరకుజరిగే అన్నికార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొనాలని జేసీ పిలుపు నిచ్చారు. నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే ఇక నుంచి

2

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రిందమంజూరైన గృహాలను వెంటనే పూర్తి చేయాలి- కలెక్టర్ ఓ.ఆనంద్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** నెల్లూరుజిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 2.0 పథకంక్రింద ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. భారత్ ప్రధానమంత్రి ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద నిర్మించిన గృహాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో మంగళవారం ప్రారంభించారు. నెల్లూరు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమం కింద నిర్మించిన 2,573 గృహాలను పూర్తి చేసి ఈరోజు లబ్ధిదారులకు అప్పగించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమం కింద 11 మండలాలలో 60 మంది లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కొత్తగా ప్రధాన మంత్రి అవాస్ యోజన కార్యక్రమం క్రింద 56 మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు పంపిణీ చేశామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ కార్యక్రమం2.0 క్రింద కొత్తగా లబ్ధిదారులనుగుర్తించి క్రొత్తప్రతిపాదనలువిధివిధానాలను ప్రధానమంత్రి వర్చువల్ గా విడుదల చేశారన్నారు. జిల్లా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమం క్రింద గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇంటితాళాలను లబ్ధిదారులకు కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ దయాకర్, టిడ్కో ఎస్ఇ జాన్సైమన్ ,కావలి గృహ నిర్మాణ శాఖ ఇ.ఇ మాధవ రావు,డి.ఇ.ఇ డి.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు మాధవయ్య, రామారావు,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## 98% మిరప రైతులు గ్రాసియా ఉపయోగం - గోద్రెజ్ ఆగ్రోవెట్

**విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ :** మిరప పంటల కోసం 98% మిరప రైతులు గ్రాసియాను ఉపయోగిం చారని, ఇది మిరప పంటలకు సమర్థవంతమైన చీడ పీడల నివారిణి అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ మంగళవారం వెల్లడించింది. దక్షిణాదిలోని మిరప మార్కెట్‌లలో నిర్వహించిన సర్వే ఫలితాలను విడుదల చేస్తూ, 57% మంది రైతులు 15-35 రోజులు మధ్య గ్రాసియాను ఉపయోగించారని కంపెనీ తెలిపింది. గ్రాసియా ను పిచికారీ చేస్తే తామర పురుగు ( త్రిప్స్) నుంచి దీర్ఘకాలిక నియంత్రణను అందిస్తుంది, రైతులు గ్రాసియాను ముందుగానే ఉపయోగిం చడంలో విలువను కనుగొంటున్నట్లు పరిశోధనలు స్పష్టంగా చూపిస్తు న్నాయి. అదనంగా, మేము సర్వే చేసిన రైతులులో 71% మంది గత సంవత్సరం 2 సార్లు కంటే ఎక్కువగా గోద్రెజ్ అగ్రోవెట్ వారి గ్రాసియాను ఉపయోగించారు. గ్రాసియా అనేది రైతులకు అత్యంత ప్రజాదరణ పొందిన, గో-టు-బ్రాండ్ అని ఇది పునరుద్ఘాటిస్తుంది" అని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె అన్నారు. "గ్రాసియా యొక్క ట్రాన్స్‌లామినార్ చర్య ఆకు నమిలే, రసం పీల్చే పురుగులు రెండింటినీ సమర్థవంతంగా నియంత్రిస్తుంది, ఆకుల కింద దాక్కున్న వాటిని కూడా ఇది నిరోధిస్తుంది. ఈ సమగ్ర రక్షణ మిరప మొక్కలు వాటి అభివృద్ధి దశల్లో ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. అందువల్ల సరైన ఫలితాల కోసం, మేము ఎకరానికి 160 మిల్లీ లీటర్ల గ్రాసియాని 2 సార్లు వినియోగించటం కోసం సిఫార్సు చేస్తుందని, మొదట 15-25 రోజుల లోపు తర్వాత 10 రోజుల వ్యవధిలో రెండవ సారి వినియోగించమని ఆయన తెలిపారు.మిరప సీజన్ సమీపిస్తున్న వేళ, చీడ పీడలు లేని మిరపకాయలు, మెరుగైన పంట ఆరోగ్యం, త్రిప్స్‌ను సమర్థవంతంగా నియంత్రించటం కోసం గ్రాసియా ను వినియోగించాలని "మిరప పంటను ఆరోగ్యకరంగా ప్రారంభించండి, గ్రాసియాతో ప్రారంభించండి" అని రైతులను ఆయన కోరారు.

## రైతు ప్రయోజనాల విషయంలో రాజీలేదు-ఎమ్మెల్యే సోమిరెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** పొదలకూరు మండలం ప్రభగిరి పట్నం వద్ద కిసాన్ క్రాఫ్ట్ ఫ్యాక్టరీ పరిశీలనసందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులుసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికిసాన్ క్రాఫ్ట్ చైర్మన్ రవీంద్రకుమార్ అగర్వాల్, వైస్ ప్రెసిడెంట్ పీఎన్ సింగ్, ఇంటర్నేషనల్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ నికోలస్ గ్రాబ్లెర్, సీఈఓ చలసాని అజయ్ కుమార్‌లు ఆత్మీయ సత్కారం చేశారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి వ్యవసాయానికి సంబంధించిన పరికరాల తయారీని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2018లో నేను వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే ఈ కంపెనీని ఇక్కడకు తీసుకొచ్చాం ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయిన తర్వాత 2021లో ఉత్పత్తి ప్రారంభించారు. ఇప్పుడు మంచి స్థాయిలోఉండటం ఆనందదాయకమన్నారు. ఇప్పటి వరకు 81కోట్లు పెట్టుబడులు,129 మంది ఉద్యోగులతో పవర్ వీడర్లు, గ్రాస్ కట్టర్లు, స్ప్రేయర్లు,మినీ హార్వెస్టర్లు,వాటర్ పంప్స్ తదితర ఎన్నో పరికరాలు తయారుచేస్తున్నారు.అంతర్జాతీయ స్థాయిలో రైతులకు సంబంధించిన పరికరాలను తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేసే కిసాన్ క్రాఫ్ట్ కంపెనీసర్వేపల్లి నియోజక వర్గంలో ఉండటం సంతోషంగా ఉంది. దేశంలో14 ఫ్యాక్టరీలతో రైతు సంబంధిత పరికరాలు తయారుచేస్తున్న కిసాన్ క్రాఫ్ట్ సంస్థ మరింతఅభివృద్ధిసాధించాలని కోరుకుంటున్నాను.వీలైనంత వరకు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచిస్తున్నాను. 2017 -18లో మైక్రో ఇరిగేషన్ కోసం రూ.1250 కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణకు రూ.650 కోట్లు ఖర్చు పెట్టాంవైసీపీ ఐదేళ్ల పాలనలోనూ ఆ స్థాయిలో ఖర్చు చేయలేదు. ప్రతి రైతు పొలంలో భూసార పరీక్షలు నిర్వహించడంతో పాటు ఫలితాలకు అనుగుణంగా అవసరమైన సూక్ష్మపోషకాలను 100శాతం సబ్సిడీపై అందజేశామన్నారు. ఒక శాఖమంత్రి కలెక్షన్లలో మునిగితేలుతుంటే మరో శాఖ మంత్రి రికార్డింగ్ డాన్సులకు పరిమితమయ్యాడు. ఆరుగాలంకష్టపడి సేద్యం చేసి మనకు ఆహారాన్నిఅందించేరైతన్నలను పూర్తిగా నిర్లక్ష్యం చేసేశారు ఇప్పుడు మళ్లీ మన ప్రభుత్వం వచ్చింది రైతులకు మంచి రోజులువచ్చాయి. సోమశిలలో 50 టీఎంసీలు దాటాయి. కండలేరు 14 టీఎంసీలకు చేరుకుంది. ఇన్ ఫ్లోస్ కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడాను.ఓ అండ్ ఎం పనులను త్వరితగతిన చేపట్టి రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరాను.ఇప్పుడు అధికారంలో ఉన్నా, గతంలో ప్రతిపక్షంలో ఉన్నా పేదల ప్రయోజనాలతో పాటు రైతుల విషయంలో రాజీ లేకుండా పని చేశాం.

# స్వచ్ఛత వైపు నడిపిద్దాం- జాయింట్ కలెక్టర్ కార్తిక్

మొదటి పేజీ తరువాయి)

జరిమానాలు విధిస్తామని కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు. నెల్లూరు నగరాన్నిపరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలందరూ తమవంతు కృషి చేయాలన్నారు. ప్రజలందరికీ కూడా స్వచ్ఛతహి సేవకార్యక్రమాల పట్లపూర్తి స్థాయిలో అవగాహన కల్పించి నెల్లూరును స్వచ్ఛ నెల్లూరు గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు అమోఘమని, వారందరికీ చెత్త సేకరణకు పరికరాలను అందజేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో కూడా మన జిల్లా నుంచి60 శానిటేషన్ బృందాలు వెళ్లి అక్కడ పారిశుద్ధ్య సేవల్లో పాల్గొన్నాయని కమిషనర్ గుర్తుచేశారు. వీరందరిని కూడా అక్టోబరు 2 గాంధీ జయంతి సందర్భంగా సత్కరించి వీరిని గౌరవించుకోనున్నట్లు ఆయన చెప్పారు.మహాత్మాగాంధీ ఆశయ సాధనలో భాగంగా మన గ్రామాలు,పట్టణాలను స్వచ్ఛగ్రామాలు, స్వచ్ఛపట్టణాలుగా తయారు చేసేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛతహిసేవా కార్యక్రమంలోభాగస్వాములు కావాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా అక్టోబరు 2వ తేదీ వరకు నిర్వహించనున్న పరిశుభ్రతా కార్యక్రమాలు, పచ్చదనం, పర్యావరణం, వ్యాసరచన పోటీలు, ఆరోగ్య శిబిరాలనిర్వహణ మొదల్కైనకార్యక్రమాల్లో ప్రజలందరూపాల్గొనివిజయవంతంచేయాలని ఆమెకోరారు. ఈ ర్యాలీలో జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జడ్పీ సిఇవో కన్నమ నాయుడు, డిఆర్‌డిఆర్, మెప్మా పీడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర,డిఎం అండ్‌హెచ్‌వో పెంచలయ్య,డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌చైతన్య,స్వచ్ఛందసంస్థల ప్రతినిధులుశాఖవరపు వేణుగోపాల్, రసూల్, అధికారులు, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాకాణి కౌంటింగ్ మిషన్లకు పనిలేదు : టిడిపి మండల నేత నీలం మల్లికార్జున యాదవ్

మొదటి పేజీ తరువాయి)

కృష్ణపట్నం పోర్టు యాజమాన్యంతో కుమ్మక్కై సుమారు పదివేల మంది వివిధ కంపెనీలలో పని చేసే ఉద్యోగులకు ఉపాధి లేకుండా నిరుద్యోగులుగా మార్చినది నీవు కాదా అని ప్రశ్నించారు. అలాగే నేలటూరు పునరావాస కేంద్రం పనులు జరగకపోవడానికి కారణం నీకు కాంట్రాక్టర్ కమిషన్ ఇవ్వలేదన్న ఉద్దేశంతోనే ఆ పనులను చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిరంతరం ప్రజల్లో ఉండే వ్యక్తి అని, అందువల్లే తాను బలహీనంగా ఉన్నాడని, అవినీతి సొమ్ముతో ప్యాలెస్ కట్టుకొని అందులో విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్న లావుగా ఉండడం పెద్ద విషయమే కాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మునిరెడ్డి, పల్లికొండ సీనయ్య, షఫీ ఉల్లా, అక్కయ్య గారి ఏడుకొండలు, బులిగర్ల శీను, నాగార్జున, శంకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత నినాదంతో స్వచ్ఛతా హి సేవా-కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

**విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం:** బుచ్చి నగరపంచాయితీ కమిషనర్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు గురించి సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం సిబ్బందితో నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివాస్ జరపనున్నట్లు తెలిపారు. స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత నినాదంతో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలల సురక్షా కార్యక్రమాలు, వాక్సినేషన్ డ్రైవ్, పోషకాహార పంపిణీ, హెల్త్ ఇన్సురెన్స్ నమోదుకు సహకారం, స్కిల్ డెవలప్మెంట్ వర్క్ షాప్స్, చివరిగా సన్మాన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

## పిఎం ఏవై గృహం ప్రారంభం

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** ప్రధానమంత్రి ఆవాస్ ఆవాస్ యోజన కింద మండల కేంద్రంలోని రాజమ్మ కాలనీలో నిర్మించిన పుచ్చలపల్లి సుబ్బమ్మ ఇంటిని మంగళవారం హౌసింగ్ డిఇ. సుబ్రమణ్యం, ఎంపీడీవో లక్ష్మణ కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మించిన ఇళ్లను దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో మండలంలో ఒక ఇంటిని ప్రారంభించాలన్న ప్రధానమంత్రి ఆదేశాల మేరకు తాము ఈ ఇంటిని ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు మృత్యుంజయ, కిరణ్ , వెలుగుఏపీ ఎం పెంచల బాబు సీసీలు పాల్గొన్నారు.

## కందుకూరులో స్వచ్ఛత హి సేవ ర్యాలీలోఎమ్మెల్యే ఇంటూరి, సబ్ కలెక్టర్ శ్రీపూజ

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :** స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలో మంగళవారం సాయంత్రం భారీ ర్యాలీ జరిగింది. మున్సిపల్ కార్యాలయం వద్ద సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అక్కడ నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు జరిగిన ర్యాలీకి ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. విద్యార్థినీ విద్యార్థులతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, టిడిపి నేతలు పాల్గొన్నారు. చివరిగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించగా, మున్సిపల్ కమిషనర్ కే.అనూష అందరితో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సబ్ కలెక్టర్ శ్రీపూజ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా అక్టోబర్ రెండు వరకు వార్డులు, పల్లెల్లో ర్యాలీలు సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీని వాసరావు, పార్టీ నాయకులు చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషాపక్షోత్సవం

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** హిందీ భాషాపక్షోత్సవవేడుకలు నెల్లూరు సంతపేటలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలోఘనంగా జరిగాయి. హిందీ భాషా దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రారంభమైన పక్షోత్సవాలను భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్కమ్యూ నికేష న్కార్యాలయం నిర్వహించింది.భారతప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారిపరవస్తు నాగ సాయిసూరి మాట్లాడుతూ హిందీభాషభారతీయులందరినీ సంఘటితంగా నిలిపి ఉంచుతుందని పేర్కొన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ మాధవిమాట్లాడుతూ,మాతృభాష తెలుగుతోపాటు జాతీయ భాష అయినహిందీని ప్రతి ఒక్కరూకచ్చితంగానేర్చుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడుశ్రీనివాసులు, హిందీ ఉపాధ్యాయులు పవన్ కుమార్,భారతి తదితరులు పాల్గొన్నారు.

## పిఎం ఆవాస్ యోజనఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** పిఎంఆవాస్ యోజనలో భాగంగా పొదలకూరు మండలం బిరదవోలులో నిర్మించిన పక్కా ఇళ్లను ప్రారంభించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిఇళ్లను పరిశీలించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామస్తులను పేరుపేరునా పలకరించడంతో పాటు ప్రజా సమస్యలపై ఆరా తీశారు.

## స్వచ్ఛతాహి సేవ ప్రారంభం

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని అధికారులు విద్యార్థుల ర్యాలీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఇఓపిఆర్డ్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమవంతు స్వేచ్ఛత కార్యక్రమం లో పాల్గొ నాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్షణ కుమార్, ఎం ఈ ఓ.మధు సూదన్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అమ్మనమ్మ ,సుబ్బమ్మ, మం జుల,టిడిపి మండల కార్యదర్శి మల్లికార్జున యాదవ్, మందల నాయ కులు అక్కాయగారి ఏడుకొండలు, ష ఫివుల్ల, బోలిగర్ల శ్రేను, శంకర్ పాల్గొన్నారు.

## మహిళలపై దాడి అమానుషం - శేషంసుదర్శన్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** నెల్లూరు జిల్లాసంగం మండలం సంగం గ్రామంలోని తూర్పు వీధిలోఏర్పాటుచేసినగణనాథుడి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసినడిజె సౌండ్తగ్గించమన్నవిషయంలో ప్రియాంక,కిన్నెరఅనే ఇద్దరు మహిళలపై తొమ్మిది మంది యువకులు దాడికి పాల్పడిన విషయం పై జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులుశేషం.సుదర్శన్ స్పందించారు.ఈ విషయంపై సంగం మండల తహసిల్దార్ కమలానాయక్,స్థానిక ఏఎస్ఐ జాకీర్ భాషతో శేషం సుదర్శన్ మాట్లాడినారు.మహిళల పట్ల దాడిచేయడం అమానుషమని, దాడిచేసినయువకులపైకేసులు నమోదుచేసివిచారణ జరిపిస్తున్నందుకు పోలీస్ వ్యవస్థకు ధన్యవాదాలు తెలియజేస్తూ, నిందితులపై చట్టపరమైనచర్యలు తీసుకోవాలని సమాజంలో మహిళలపట్లఇలాంటివిజరగకుండా అందరూ బాధ్యతగా ఉండాలనిప్రభుత్వ అధికారులకు సహకరించాలనిశేషంసుదర్శన్ఒకప్రకటనలోతెలియజేశారు .

## ఎన్ఎంయు ఏ సీనియర్ నాయకుడు నరసయ్య సంతాపం

**విశాలాంధ్ర-రాపూరు :** రాపూరులోని బాలాజీ కల్యాణమండపం లో రా పూరు డిపో ఎన్ఎంయు సీనియర్ నాయకులు స్వర్గీయ కూకాటి. నరసయ్య సంతాపసభ జరిగింది. ఈ సభకు రాష్ట్ర కార్యదర్శి పి.ఎస్ . రెడ్డి జోనల్ కార్యదర్శి కె. లుక్సన్ జిల్లా అధ్యక్షులు డి. శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో జోనల్ కార్యదర్శి లుక్సన్ మాట్లాడుతూ నరసయ్య రాపూరు డిపోలో కార్యదర్శిగా అధ్యక్షులు గా పనిచేసి కార్మికులకు ఎనలేని సేవ చేసాడని అలాంటి నాయకుడు లేనిలోటు ఎవ్వరు తీర్చలేరని తెలి పినారు. రాష్ట్ర కార్యదర్శి పి.ఎస్ రెడ్డి మాట్లాడుచు నర్సయ్య మృతి యూనియన్ కు తీరని లోటు అని ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని ఘనంగా నివా ళులు అర్పించారు.జిల్లా అధ్యక్షులు డి ఎస్. వాసులు, డిపో సెక్రటరీ ఏ. వి. రమణయ్య పాల్గొన్నారు.

## పెంచలకోన దేవస్థాన హూండి లెక్కింపు..

**విశాలాంధ్ర-రాపూరు:** శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంలో 90 రోజులకు గాను స్వామి హుండీలు లెక్కింపు ద్వారా మొత్తం రూ. 1,22,52,342 ఆదాయం లభించింది. మిక్స్ బంగారు ఆభరణాలు 000.375. 000 గ్రాములు, మిక్స్ వెండి ఆభరణములు కేజీ 005.600.000 గ్రాములు, విదేశీ కరెన్సీయు ఎస్ఏ 1 డాలర్లు - 4 ,5 డాలర్లు - 3,10 డాలర్లు -5,100 డాలర్లు-1, ఆస్ట్రేలియన్ డాలర్స్ 5-2, సౌదీ అరేబియన్ రియాల్స్1-1, రియల్స్5-1,రాయల్స్100-1, సింగపూర్ డాలర్స్2-3, సింగపూర్ డాలర్స్5-1, ఒమన్రియల్1/2-11, బైస్100-17, క్వాటార్ రియాల్స్100-1,నేపాల్ రూపాయ10-1, కువైట్ దినార్లు 1/4-5, దినార్లు-1/2-6, 1 దినార్లు-12, 5 దినార్లు-1, 10 దినార్లు -1, శ్రీ వారి నిత్యాన్నదానం హుండీ ద్వార రూ. 5,89,891ఆదాయం వచ్చిందని కార్యనిర్వహణ అధి కారి కె వి సాగర్ బాబు తెలిపారు. హుండీ లెక్కింపునకు పర్యవేక్షణ నిమిత్తం నెల్లూరు జిల్లా అసిస్టెంట్ కమిషనరు శ్రీనివాసరావు,ఈఓ పి.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాం కు పెంచలకోన బ్రాంచ్‌కు జమ చేశారు.

## ఉర్దూ పాఠశాలల కాంప్లెక్స్ సమావేశం

**విశాలాంధ్ర-ఉదయగిరి :** స్థానిక శ్రీ ఆల్తురు రామిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గం కాంప్లెక్స్ బుధవారం సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలను జిల్లా డిప్యూటీ ఉర్దూ ఇన్స్పెక్టర్ షేక్ ఖాజా మొహిద్దీన్ స్థానికమండల విద్యాశాఖ అధికారి 2 శ్రీ తోట శ్రీనివాసులు పాఠశాల సముదాయ చైర్మన్ వి బాలకేశవులు ప్రారంభించారు. ఈ సమావేశంలోఉదయగిరి పాఠశాల సముదాయ సెక్రటరీ ఎస్ కేజీ షఫీ అహ్మద్, రిసోర్స్ పర్సన్స్‌గా ఎస్ కే ఎండి కరీం, ఎస్కే షంషాద్ బేగం, ఎస్ కే ఇనాయత్ కరిముల్లా పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాష్ యోజన్ ఇల్లును ప్రారంభించిన టిడిపి అధ్యక్షులు

**విశాలాంధ్ర-రాపూరు:** ప్రధాన మంత్రి ఆవాష్ యోజన క్రింద మంజూరు అయిన ఇల్లు రాపూరు సిద్దలయ్య సెంటర్ లో కొలిమి వద్ద మంగళ వా రం రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందోలు. వెంకటేశ్వర్లు రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేయ డం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ ఏ ఏడుకొండలు,హౌసింగ్ బోర్డు ఎ ఈ రామకృష్ణ,వర్క్ ఇన్స్పె క్టర్ లు, టిడిపి నాయకులు, తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛత హీ సేవా ర్యాలీ

**విశాలాంధ్ర-ఉదయగిరి :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి పంచాయతీ బస్టాండ్ వరకు స్వచ్ఛత హీ సేవా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో నేటి నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమం నిర్వహణకు మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేసామన్నారు. 11 సచివాలయాలకు ఇన్చార్జ్‌ను నియమించామన్నారు. జరిగే కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందన్నారు.

## పవిత్రోత్సవాలలో విశేష హోమాలు,తిరుచ్చి వుత్సవం

**విశాలాంధ్ర-రాపూరు:** పెంచలకోన క్షే త్రంలో పవిత్రోత్సవాల సందర్భంగా సోమవారం వేద,దివ్య ప్రబంధ, పారాయణ విశేష హోమం, నివేదన శాత్తు వేద,దివ్య ప్రబంద పారాయణ విశేష హోమం, తిరుచ్చి ఉత్సవం,నివేదన శాత్తు ముర్రై ఆలయ ప్రధాన అర్చకులు, మంత్రోచ్ఛారణలతో నిర్వహించారు.

## ఉపాధి కూలీలకు పని కల్పించండి : దేవదానం

**విశాలాంధ్ర -మనబోలు :** ఉపాధి కూలీలకు పని కల్పించాలని వ్యవసాయ కూలీ సంఘం అధ్యక్షులు దేవదానం డిమాండ్ చేశారు. మంగళవారం అయినా మనుబోలు మండలం చెర్లోపల్లి సచివాలయం వద్ద ధర్నాకు దిగారు. గత ఏప్రిల్ నెలలో వారం రోజులు ఉపాధి కూలీలకు పని కల్పించారని తర్వాత రెండు నెలల పాటు పనులు కల్పించలేదని మరల మూడు వారాలు పని కల్పించి తరువాత ఎలాంటి పనులు ఉపాధి కూలీలని పనులు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో చెరువులు స్మశాలాల మరమ్మత్తులు కంపచెట్ల తొలగింపు వంటి ఎన్నో పనులు ఉన్నా, పనులు లేవని ఉపాధి హామీ అధికారులు చెప్పడం ఏమిటని నివసించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడితే కోటి ఆసలతో ఉపాధి కూలీలు వేతనాలు పెంచుతారని ప్రతిరోజు పని ఉంటుందని ఆశగా ఎదురు చూస్తే ,ప్రస్తుతం పనులు లేవంటూ సిబ్బంది చెప్పడం ఆశాస్ప దంగా ఉందని అన్నారు. గ్రామంలో ఉపాధి కూలీలకు వెంటనే పని కల్పించాలని డిమాండ్ చేశారు .ఉపాధి కూలీలకు పని కల్పిస్తే వారి జీవన ప్రమాణాలు మెరుగుతాయని అన్నారు . ఈ కార్యక్రమంలో రమణయ్య, కావేరి రమణమ్మ, సూర్యనారాయణ, మల్లీ, మస్తానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా "స్వచ్ఛతా హి సేవ 2024"

**విశాలాంధ్ర-బిట్రగుంట:** స్వచ్ఛగ్రామాలే లక్ష్యంగా తెలుగురాష్ట్రాల్లో ఈ నెల17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న "స్వచ్ఛతాహి సేవ 2024 "కార్యక్రమంలో భాగంగా మంగళవారంబోగోలులో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి 10 ఏళ్ల పూర్తయినసందర్భంగా స్వచ్ఛభారత్ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బోగోలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి అంబేద్కర్ కూడలివరకు, పాఠశాల విద్యార్థులు, పంచాయితీసిబ్బంది, అంగన్వాడీసిబ్బంది, వైద్యఆరోగ్యశాఖసిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందిపాటి అనిత, మండల తెలుగుదేశంపార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, ఇంచార్జ్ మండల విస్తరణాధికారి అబ్దుల్ జహీర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛతహి సేవలో ముమ్మర కార్య క్రమాలు : ఎంపిడిఓ

**విశాలాంధ్ర-రాపూరు:** స్వచ్ఛగ్రామాలే లక్ష్యంగా స్వచ్ఛతహి సేవ ఈ నెల 17 మంగళవారం నుండి అక్టోబర్ 2 వరకు స్వేచ్ఛా హిం సేవ 2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాపూరులో మండల అభివృద్ధి అధికారి ఏ ఏడుకొండలు అద్వార్యాన భారీ ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛ భారత్ మిషన్ పూర్తి అయి, స్వచ్ఛ భారత్ దివాస్ కార్యక్రమానికి శ్రీ కారం చుట్టారు. రాపూరు ఎంపిపి కుమ్మరి గుంట ప్రసన్న, జడ్పిటిసి వైస్ చైర్మన్ చిగురుపాటి ప్రసన్న, సిడిపిఓ సునంద, సర్పంచ్ భూపతి జయమ్మ, మండల టిడిపి నాయకులు,నల్లవడ్ల వేంకటరమణా రెడ్డి,తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు, రాపూరు మాజి వైస్ సర్పంచ్ షేక్ ముక్తార్,టిడిపి రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యనిర్వాహక కార్య దర్శి పచ్చిగళ్ళ రత్నం,రాపూరు మేజర్ పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ విస్తర ణాధికారి శ్రీనివాసులు, సర్పంచ్ ఆకలి వలస పెంచల రెడ్డీ, శ్రీపురం రాజా,నాయకులు, ఆధి కారులు, పాఠశాల విద్యార్థులు, అంగన్వాడి సిబ్బంది,సచివాలయం సిబ్బందితో మండల కార్యాలయం నుండి పుర వీధులలో పచ్చదనం,పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తు ర్యాలీ నిర్వహించారు. తదనంతరం ఎంపిడిఓ పలువురు ప్రజానాయకులు,నల్లవడ్ల,షెక్ ముక్తార్, పచ్చిగళ్ళ మాట్లాడుతు ఇప్పటి నుండి అక్టోబర్ 2వరకు నిర్వహించే పలు స్వచ్ఛతా కార్యక్రమాల గురించి వివరించారు.

## తన్నీరు శారద జ్ఞాపకార్థం మహిళలకు నైటీలు పంపిణీ

**విశాలాంధ్ర - నెల్లూరు టౌన్:** కీర్తిశేషులు తన్నీరు శారద సంవత్సరికం సందర్భంగా ఆమె అల్లుడు మంచికంటి వెంకటనారాయణ, కూతురు హేమమాలిని, మనవళ్లు పవన్ కుమార్, కళ్యాణ్ కుమార్ సుబ్బారావు, ప్రసూన, చేతన కృష్ణ తదితరులు మంగళవారం, బుజబుజ నెల్లూరు శివారు ప్రాంతంలోని ఆస్థాన హెచ్టియ మహిళా మండలివృద్ధుల ఆశ్రమంలో మహిళలకు నైటీలు పంపిణీ చేశారు. మగవారికి టెంకాయ నీళ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంచి పెట్టారు. ఈసందర్భంగా పిహెచ్పి జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ ఈలోకంలో లేని వారిని వెంటనే మర్చిపోవడం మానవ సహజ లక్షణమన్నారు. అటువంటి పరిస్థితుల్లో కూడా ఆమె ఈలోకంలో లేక ౕపోయినప్పటికీ ఆమెను గుర్తుగా పెట్టుకుని ప్రతి సంవత్సరం ఆమె జ్ఞాపకార్థం నిరుపేదలకు, అనాధలకు,అభాగ్యులకు ఇటువంటి కార్యక్రమాలు చేయడంఎంతో ఉదాహవమని అన్నారు. ఈ కార్యక్రమంలో రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్రసూల్,ఆశ్రమనిర్వాహకులుసాదిక్తదితరులుపాల్గొన్నారు.

## నులి పురుగులను నిర్మూలిద్దాం

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జాతీయ నులి పురుగుల నిర్మూలనకార్యక్రమంలోభాగంగాపిల్లలకుఅల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టైలర్స్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ కె. ఐశ్వర్య రాజ్యలక్ష్మి చేతులు కడుక్కునే 8 రకాల విధానం చేసి చూపి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,బయట తిరిగేటప్పుడు బూట్లు లేదా చెప్పులు ధరించడం, మరుగుదొడ్డి వాడిన తరువాత ఏదైనా తినక ముందు చేతులు శుభ్రంగాసబ్బుతోకడుక్కోవడం తదితర మంచి అలవాట్లు అందరూ పాటించాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. కావున పిల్లలు చిన్నప్పటి నుంచి ఆరోగ్యం పై అవగాహన కలిగి వుండాలి. గోళ్ళుచిన్నవిగా,శుభ్రంగాఉంచుకోవాలి, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జనచేయకూడదు ఎప్పుడూమరుగుదొడ్డిని ఉపయోగించడం.కూరగాయలు, పండ్లు శుభ్రంగా కడుక్కోవాలి మొదలైన మంచి అలవాట్లు పిల్లలు చిన్నప్పటి నుంచి తప్పకుండా అలవర్చుకోవాలని అన్నారు.అనంతరంవిద్యార్థులకు అల్బెండజోల్ 400 మిగ్రా మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ఆఫీసర్ వేణు ఉపాధ్యాయులు కిరణ్ ఏయన్ యం మిరియమ్మ,విద్యా వాలంటీర్ రాశి ఆశా కార్యకర్త స్వాతి పాల్గొన్నారు

## పౌష్టికాహారంతో అనారోగ్యం దూరం: సూపర్వైజర్ పద్మజ

**విశాలాంధ్ర -మనుబోలు:** పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని గొట్లపాలెం, వడ్లపూడి, అక్కంపేట, సూపర్వైజర్ పద్మజ తెలిపారు. మంగళవారం పోష్టికాహార మసోత్సవాల కార్యక్రమం మనుబోలు మండలంలోని అక్కంపేట అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు వెంకటాచలం సి డి పిఓ విజయలక్ష్మి సూచనలతో నెల రోజులు పాటు మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు కార్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడి కార్యకర్తలు: భారతి,జానా వసుంధర, ఎస్కే మస్తానమ్మ,ఏఎన్ఎం కనక దుర్గమ్మ,ఆయాలు విజయలక్ష్మి, ఝాన్సీ పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలనపై అవగాహన

**విశాలాంధ్ర-రాపూరు:** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్ర మంలో భాగంగా మంగళవారం రాపూరు లోని మద్దుల మడుగు సింహపురి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యా ర్థినీ, విద్యార్థులకు నులి పురుగుల నివారణపై అవగాహన పరిచి విద్యార్థిని విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, ఏఎన్ఎమ్ సన్యాసమ్మ, ఆశా వర్కర్ చిన్నమ్మ పాల్గొన్నారు.

## నులిపురుగులనివారణకు "ఆల్బెండజోలే " నివారణమార్గం

**విశాలాంధ్ర-బిట్రగుంట :** శరీరంలోని ప్రేగుల్లో చేరిన నులి పురుగుల నివారణకు ఒక్క ఆల్బెండజోల్ మాత్రతో చెక్ పెట్టవచ్చని ఒకటి నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలు తప్పకుండా ఈ మాత్రలు తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ బోగోలు పర్యవేక్షణ అధికారి కోటేశ్వరి తెలిపారు. బోగోలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని పిల్లలకు మంగళవారం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి సోనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాధయ్య, అంగన్వాడి ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణకు ఒక్క ఆల్బెండజోల్ మాత్రతో చెక్

**విశాలాంధ్ర -రాపూరు:** రాపూరు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు, పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడి కేంద్రలలో మంగళవారం జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా రాపూరు బాలికల ఉన్నత పాఠశాల, బాలికల గురుకుల పాఠశాలలో ఎంపీడీవో ఏడు కొండలు పర్యవేక్షణలో రాపూరు మండల విద్యాశాఖ అధి కారి శ్రీని వాసులు అద్వార్యాన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ ఆల్బెం డజోల్ మాత్రలను మింగించారు.మండలం మొత్తం మీద 1 నుండి 19 సంవత్సరాలు వయ సు గల 10900 లమందిక నులిపు రుగుల నివారణ మందులను తిని పించడం లక్ష్యంకాగ 10054 మందికి మాత్రలు మింగించడం జరిగింది.మిగిలిన వారికి ఈ నెల 25వ తేదిన మాప్ ఆప్ రౌండ్ నందు మింగిం చడం జరుగుతుందని ఎంపిడిఓ తెలియజెసారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఎంపిహెచ్ ఈఓ అబ్దుల్ సలాం,హెచ్ వి సుప్రజ, ఎంపిహెఏ కాంతమ్మ,ఎంఎల్ హెచ్ పి సురేఖ , ఆషా కార్యకర్తలు పాల్గొ న్నారు.

## విజయవాడ వరద బాధితులకు చిన్నారి నిత్య ఆర్థిక సహాయం

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం :** మండలంలోని అంక భూపాలపురం ఎంపీయూపీ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న బక్కమంతల మురళి కృష్ణవేణి దంపతుల కుమార్తె.నిత్య విజయవాడ వరద బాధితులకు తను దాచుకున్న పాకెట్ మనీ హుండీ డబ్బులు 724 మంగళవారం పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్కు చెక్కు రూపంలో అందించారు. ఈ చిన్నారి దాతృత్వానికి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, గ్రామ ప్రజల అభినందించారు.

## మోడీ పుట్టినరోజు దేవాలయంలో ప్రత్యేక పూజలు

**విశాలాంధ్ర -రాపూరు:** ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ జన్మ దినం మంగళ వారం సందర్భంగా రాపూరు మండ ల భారతీయ జనతా పార్టీ మండలా అధ్యక్షుడు దూడల పెంచలయ్య అద్వార్యాన మద్దిల మడుగులోని శ్రీ మహావిష్ణువు శ్రీ ఆయప్ప గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో పెషేంట్లకు బ్రెడ్ పాలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దూడల పెంచలయ్య, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సమర్ల జయసింహ, మహిళామోర్చా నాయకురాలు ఎగురుక్రూపవతి, జనసేనా మండల అధ్యక్షులు పొ ట్టేళ్ల పెంచలస్వామి,కిసాన్ మొర్చా అధ్యక్షులు మాదిరెడ్డి ఆదిరెడ్డి, సెక్ర టరీశివప్రసాద్, గోపాల్, వెంకటాద్రి, శ్రీనివాసులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధికి 20వేల చెక్కు:ఏగూరి రఘు

**విశాలాంధ్ర నెల్లూరు బ్యూరో :** జలదంకి మండలం తెలుగు దేశం పార్టీ ఐటీ సెల్ అధ్యక్షులు ఏగూరి రఘు వరద బాధితుల సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్కు 20వేల రూపాయల చెక్కును మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మునగాల తిరుమలరెడ్డి, ఉప్పుటూరి సుధీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

**విశాలాంధ్ర -మనుబోలు:** వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు మనుబోలు కోదండరాం పురం ఎస్టీ అంగన్వాడి కేంద్రంలో సెకార్ సూపర్వైజర్ సిహెచ్ రమణమ్మ ఆధ్వర్యంలో మాసోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారులు ఆదేశాల మేరకు నెలరోజులపాటు మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రంలో పోస్టుకాహార మాసవిలో నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పరిసరాలలో దొరికే తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం పదార్థాలను తీసుకోవడం వలన రక్తహీనతను అరికట్టడంతో పాటు హిమాగ్లోబిన్ శాతం పెరుగుతుందన్నారు. గర్భవతులు ఐరన్ ఎక్కువగా లభించే మునగకూర, గోంగూర, వంటి ఆకుకూరలు బెల్లం, రాగి ,వేరుశనగ వంటి చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు అనంతయ్య శివకుమార్ ఏఎన్ఎం ప్రశాంతి, అంగన్వాడీ కార్యకర్త సుగుణమ్మ ,గర్భవతులు, బాలింతలు, కిసోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుకూరులో దళితులపై దాడిని సోమిరెడ్డిపై రుద్దడం తగదు

**విశాలాంధ్ర-మనుబోలు:** టిడిపి దళితుల పార్టీ అని మనుబోలు టిడిపి దళిత ఐక్యవేదిక మంగళ వారం పేర్కొంది. స్థానిక తహ సిల్దార్ కార్యాలయం వద్ద దళిత ఐక్యవేదిక టిడిపి నాయకులు మీడి యాతో మాట్లాడారు. ముత్తుకూరు లో దళితులపై జరిగిన దాడికి సోమిరెడ్డిపై రుద్దడం సరైన పద్ధతి కాదని దళిత నాయకులు రాయపాటి కిరణ్ కుమార్ హెచ్చరించారు. దళితులకు న్యాయం చేసిన పార్టీ టిడిపియేనని అన్నారు. రాష్ట్రంలో చంద్ర బాబు నాయుడు, సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దళితుల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అందించారని తెలిపారు. దళితులపై వేధింపులు, అత్యాచారాలు, హత్యలు చేసిన ఘనత వైసీపీ ఇదేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది దళితులను ఇబ్బందులకు గురిచేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. అదేవిధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో దళితులను వేధించిన ఘనత కాకాని దేనని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ రుణాలు ఎత్తేసారని విమర్శించారు. ముత్తుకూరులో జరిగిన దళితుల దాడికి ఎమ్మెల్యే సోమిరెడ్డి కు ఎలాంటి సంబంధం లేదని ఆయనపై రుద్దే ప్రయత్నం ప్రతిపక్ష నాయకుడు కాకాని చేయడం తగదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో దళితులకు సంక్షేమ పథకాలు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. దళితులు ఎలాంటి సమస్యలైనా నియోజకవర్గంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బల్లా హరేంద్ర,రామకృష్ణ,బొ డ్డు మస్తానాయ్య, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్

**విశాలాంధ్ర-రాపూరు:** రాపూరులోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పెడరెషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్ ఈనెల 19 నుండి 21 వరకు నిర్వహిస్తామని హెచ్ఈఎసి ఉపాధ్యాయులు తెలిపారు. ఈ పోటీల్లో మండలంలోని అన్ని పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పాల్గొనవచ్చున్నారు. ఈ పోటీలు రెండు విభాగాలుగా వుంటాయన్నారు. యు 14 : 14 సం రాలు లోపు విద్యార్థులు 1-1-2011, యు17 :17సంరాలు లోపు విద్యార్థులు 1-1-2008 లోపు జన్మించి ఉండాల న్నారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు పాఠశాల ధృవీ కరణ పత్రం తీసుకురావాలన్నారు. ఇతర వివరాలకు మండల కో ఆర్డినేట ర్ పి రమేష్ ఎస్సే(పిఈఏ)రాపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంప్రదించాలన్నారు. ఈ క్రీడా పోటీలన్నియు బాలుర వున్నత పాఠశాలలో క్రీడా మైదానంలోనె జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు ఏ.దయాకర్ రావు తేలియజేశారు.

## జొన్నవాడ దేవస్థానంలో స్వచ్ఛత కార్యక్రమం

**విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం:** స్వభావ్ స్వచ్ఛత- సంస్కార్ స్వచ్ఛత" అనే థీమ్ కింద స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛతా హి సేవా (ఎస్సీ హెచ్ ఎస్) కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో 17 సెప్టెంబర్, 2024 నుండి అక్టోబర్ 2, 2024 వరకు నిర్వహించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా కమిషనర్, దేవదాయ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారు ఆదేశములు మేరకు జొన్నవాడ దేవస్థానం నందు యాక్షన్ ప్లాన్ ప్రకారం మొదటి రోజు గర్భాలయ సన్నిధిలలో గోడలు, దర్శన క్యూ లైన్లు, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, ఎగ్జాస్టర్స్, కిటికీలు, తలుపులు, ద్వారములు, శుభ్రం చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధార్మిక సిబ్బంది, సెక్యులర్ సిబ్బంది, పొరుగు సేవ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

**విశాలాంధ్ర-ఉదయగిరి :** స్థానిక పట్టణంలోని గాజులు వీధిలో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది వివరాల మేరకు వింజ మూరుకు చెందిన సయ్యద్ షరీఫ్ తోట విస్తిరాణి (23) కలిసి నివాసం ఉంటున్నారు వీరిద్దరికి రెండు నెలల పాప కూడా ఉంది కుటుంబ కలహాల కారణంగా విస్తీరాణి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది వార్త దవానుల వ్యాపించడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై కే శ్రీనివాసులు సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 20న సండే మార్కెట్ 40వ వార్షికోత్సవం

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** సండే మార్కెట్‌గా ఏర్పడి 40 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఈనెల 20వ తేదీన 40వ వార్షికోత్సవ సభలు నెల్లూరు లోని టౌన్ హాల్‌లో నిర్వహిసు న్నామని సండే మార్కెట్ గౌరవ అధ్యక్షులు జె కిషోర్ బాబు తెలిపారు.మంగళవారం నెల్లూరులోని సండే మార్కెట్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని సండే మార్కెట్ 40 సంవత్స రాల కిందట ఏర్పడిందన్నారు. అంతకుముందు వీరంతా నెల్లూరు నగరంలోని ప్రధాన రోడ్డు ప్రాంతాలలో ఆదివారం పూట పాత బట్టలు ప్లాస్టిక్ సామాన్లు,ఫ్యాన్సీ ఆర్టికల్స్ రోడ్డుమీద పెట్టు కుని అమ్ము కునేవారన్నారు. అయితే అక్కడ ట్రాఫిక్కు తదితర సమ స్యలు రావడంతో వారందరికి అక్కడ అమ్ముకునేందుకు అవకాశం లేకపోయిందని తెలిపారు. నాడు ప్రభుత్వంతో మాట్లాడి వారం దరికీ ఒకచోట అమ్ముకునేందుకు అవకాశం కల్పించాలని చేసిన పోరాటం ఫలించిందన్నారు. ఇప్పటికి 40 ఏళ్లు గడిచిందన్నారు. ఈ వార్షికోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా సండే మార్కెట్ లో వ్యాపారం చేసుకునే వ్యాపారస్తుల కుటుంబ సభ్యులకు వారి పిల్లలకు పాటల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జరిగే సభలో వారందరికీ బహుమతి ప్రధానాలు చేస్తామన్నారు. ఈ సభకు నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా పని చేసినటువంటి కె రాజు, రాష్ట్ర రైతు కూలీ సంఘం అధ్యక్షురాలు ఝాన్సీ, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ తాడేపల్లి దుర్గేష్, సర్వోదయ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ కాళిదాసు, పురుషోత్తం చలంచర్ల భాస్కర్ రెడ్డి, టి సుకుమార్ రెడ్డి, చిరు శని కోటిరెడ్డి, ఎస్కే కాలేషా, తదితరులు పాల్గొంటారని తెలిపారు. కావున నెల్లూరులోని అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కిషోర్ బాబు కోరారు.ఈ సమావేశంలో సండే మార్కెట్ అసోసియేషన్ కార్యదర్శి సిందిల్ల్ కుమార్, పి శరవణ తదితరులు పాల్గొన్నారు.

## విపిఆర్ ఫౌండేషన్ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్స్-ఎమ్మెల్యేప్రశాంతి రెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** మనిషిని జీవచ్ఛవంలా క్యాన్సర్ వ్యాధిని ప్రాధమికదశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చునని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్స్ నేటి నుంచి కొడవలూరు మండల కేంద్రంలో సేవలు అందించనుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. వారం రోజుల పాటు ఇందుకూరు పేట మండల పరిధి లోని వివిధ గ్రామాలకు చెందిన 500 మందికి పైగా మహిళలు పురుషులకు క్యాన్సర్ స్క్రీనింగ్ చేసినట్లు ఆమె వెల్లడించారు. తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో టిటిడి ప్రాణదాన పథకం ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తామన్నారు. ఇందుకూరు పేట మండలంలో క్యాన్సర్ వ్యాధి తీవ్రతకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించి క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం విజయంతం చేసినవారికి ఎమ్మెల్యేప్రశాంతిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.కొడవలూరు మండల కేంద్రంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుపతి స్విమ్స్ హాస్పిటకు చెందిన క్యాన్సర్స్పెషలిస్టులతో నిర్వహించే ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ కు 35 ఏళ్ళు పై బడ్డ ప్రతి మహిళ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రాణాంతక క్యాన్సర్ భూతాన్ని కూకటివేళ్ళతో పెకలించాలంటే క్యాన్సర్ స్క్రీనింగ్స్ ఒక్కటే మార్గమని స్వచ్ఛంద సంస్థలు సైతం ముందుకొచ్చి క్యాన్సర్ రహిత కోవూరు సాధనకై కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికోరారు.

## మనుబోలులో స్వచ్ఛతహిసేవ కార్యక్రమం: ఎంపిడిఓ

**విశాలాంధ్ర- మనుబోలు:** స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా స్వచ్ఛతహి సేవ ఈ నెల 17 మంగళ వారం నుండి అక్టోబర్ 2 వరకు స్వేచ్ఛా హిం సేవ 2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం మనుబోలు లో మండల అభివృద్ధి అధికారి జి. వెంకటేశ్వర్లు అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛ భారత్ మిషన్ పూర్తయ్యి, స్వచ్ఛ భారత్ దివాస్ కార్యక్రమానికి శ్రీ కారం చుట్టారు. మనుబోలు ప్రధాన కూడల వద్ద ఎంపీపీ వజ్రమ్మ, పంచాయతీ కార్యదర్శులు, ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థి ,విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. సచివాలయం సిబ్బందితో మండల కార్యాలయం నుండి పురవీధులలో పచ్చదనం,పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

## బిలకూట క్షేత్రంలో పౌర్ణమి గరుడ సేవ

**విశాలాంధ్ర-బిట్రగుంట:** బోగోలు మండలంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండబిట్రగుంట బిలకూటక్షేత్రంలో బుధ వారం రాత్రి శ్రీవారి పౌర్ణమి గరుడసేవ అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ముఖ్యకార్య నిర్వహణ అధికారి అరవరాధాకృష్ణ మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా హైదరాబాద్ గ్రీన్ సిటీకంపెనీయజమానులు కొండరాజుసుబ్బరాజు వారి ధర్మపత్ని వెంకటరమణమ్మ వ్యవహరిస్తారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలోమాదిరిగా ప్రతిపౌర్ణమికి నిర్వహించే శ్రీవారి గరుడసేవలో పెద్దసంఖ్యలోభక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.

## మోపాడు చెరువు ఇరిగేషన్ ఈఈని కలిసిన పోలినేని రమేష్

**విశాలాంధ్ర- కొండాపురం :** ఉదయగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలు మేరకు మోపాడు దిగువ భాగాన ఉన్న బీర్జీలు తూములు కాలువ బాగోగు పరిస్థితులు అది ఎమ్మెల్యేకి వివరించారు. ఎమ్మెల్యే లెటర్ తీసుకొని మంగళవారం మోపాడు చెరువు మాజీ సాగునీటి సంఘం నాయకులు పోలినేని రమేష్ మోపాడు ఈఈని ఒంగోలులో కలిశారు. ఈఈ మాట్లాడుతూ త్వరలో మోపాడు కాలువను పరివేక్షణ చేసి ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ చెప్పేన మేరకు ఈ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## పోకూరులో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహప్రవేశం

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం :** మండలంలోని పోకూరు గ్రామ పంచాయతీలో ప్రధాన మంత్రి ఆవాస యోజన గ్రామీణ పథకం ద్వారా నిర్మించిన ఇంటికి గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అప్పనబోయిన మాల్యాద్రి, దండిబోయిన నరసమ్మ అను లబ్ధిదారుల గృహ ప్రవేశం అధికారికంగా జరిపిన మండల అధికారులు యజమానికి ఇంటి తాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో సోమినేని తిరుమలరావు, నల్లమోతు రవీంద్ర, నవులూరి సుబ్బానాయుడు, ఘటమనేని లక్ష్మీనారాయణ, రావి కృష్ణ, దొండిమద్దెల నాగభూషణం, గురిజాల బెంజిమాన్, హౌసింగ్ అధికారులు శ్రీనాథ్, సుబ్రమణ్యం, సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొరను పరిరక్షించాల్సిన అవసరముంది

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :** టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరులో మంగళవారం ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి విద్యార్థిని విద్యార్థులకు ఓజోన్ పొరను పరిరక్షించాల్సిన అవసరం గురించి వివరించారు. పర్యావరణాన్ని కాపాడటం, కర్బన ఉద్గారాలను తగ్గించుకోవడం అందరి బాధ్యతని విద్యార్థిని విద్యార్థులని చైతన్యపరిచారు. ప్రతి విద్యార్థి కళాశాలలో ఒక మొక్క నాటి ఆ మొక్కను సంరక్షించే బాధ్యతను విద్యార్థినీ విద్యార్థులు తీసుకోవాలని తెలియజేశారు. రసాయన శాస్త్ర విభాగ ఇన్చార్జ్ బి కమల్ బాబు విద్యార్థినీ విద్యార్థులకు ఓజోన్ పొర, దానికి సంబంధించిన సాంకేతిక పరమైన అంశాలను గురించి వివరించారు. భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎన్వి శ్రీహరి మాట్లాడుతూ ఓజోన్ పొర క్షీణించడానికి గల కారణాలను వివరించారు. అధ్యాపకులు డాక్టర్ బి రాజగోపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, పారిశ్రామిక కాలుష్యాన్ని తగ్గించడానికి అందరూ కృషి చేయాలని, విద్యార్థులు ఆలోచించే పౌరులుగా తయారై పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు. ఫైనల్ ఇయర్ బీ జెడ్ సి విద్యార్థిని ఎస్కే. ఉజ్మా మాట్లాడుతూ ఓజోన్ పొరకు సంబంధించిన అనేక రసాయన అంశాలను, అది ఏవిధంగా క్షీణిస్తుందో కొన్ని ఉదాహరణలతో చాలా స్పష్టంగా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసింది. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగ విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఓజోన్ పొర క్షీణత మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి, డాక్టర్ కె వి పద్మావతి, కే కరుణ కుమార్,జి బ్రహ్మయ్య, కే నరేష్ రాజా, డాక్టర్ కే సుజాత, జి నరసింహారావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

**విశాలాంధ్ర -మర్రిపాడు :** మండల కేంద్రమైన మర్రిపాడు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ గోపినాథ్ ఆదేశాలతో ఆరోగ్య సిబ్బంది పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సూపవైజర్ జగన్, హెచ్ఇఓ కొండారెడ్డి, ఏఎన్ఎం రవణమ్మ, ఆశ సుబ్బమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.